RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 414 | 02 గురువారం జూలై 2026. | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై వేర్వేరు లెక్కలు చెప్పారు..

## ఎవరి లెక్కలు నిజం?

### : హరీశ్ రావు



శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు.ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని... అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు.ఎన్నికల సమయంలో షరతులు లేని రూ.2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేసిన రైతు మోసాలపై అసెంబ్లీతో పాటు ఏ వేదికపైనైనా చర్చకు తాము సిద్ధమంటూ సవాల్ విసిరారు.

## పాలనపై చర్చకు సిద్ధం..

# తేదీ చెప్పండి

### : రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రస్తుత పాలన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. ఈ చర్చకు సంబంధించిన తేదీ, సమయాన్ని ఖరారు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇటీవల రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గడువులో సగం కాలం పూర్తయినా, చెప్పుకోవడానికి ఒక్క విజయం కూడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వరి సాగు 2014-15 నాటికి ఉన్న 26 లక్షల హెక్టార్ల నుంచి, పాలన ముగిసే సమయానికి 59 లక్షల హెక్టార్లకు పెరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత ప్రభుత్వంపై నిందలు వేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ. 3.5 లక్షల కోట్లు మాత్రమేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి 72 సార్లు ఢిల్లీ పర్యటనలు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ, ప్రెస్ క్లబ్ లేదా జూబ్లీహిల్స్ ప్యాలెస్.. వేదిక ఏదైనా చర్చకు తాను వస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చర్చకు రేవంత్ రెడ్డి లేదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చినా తనకు అభ్యంతరం లేదన్నారు. "ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా



నిరూపించడంలో నేను విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటాను" అని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.

# రైతులకు తెలంగాణ సర్కార్ శుభవార్త..

## 9 రోజుల్లో రూ.9,000 కోట్లు జమ

రైతు భరోసా పథకం కింద రానున్న తొమ్మిది రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.9,000 కోట్లు జమ చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన రైతు భరోసా నిధులను విడుదల చేశారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వం సిఫార్సు చేసిన ఏడు రకాల అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను సాగు చేయాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతు భరోసాకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, రైతు వేదికల వద్ద నాణ్యమైన వరి విత్తనాలను సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం గత 30 నెలల కాలంలో రైతుల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. 25.35 లక్షల మంది రైతులకు సంబంధించి రూ.20,000 కోట్ల రుణాలను మాఫీ చేశామని గుర్తుచేశారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద రూ.36,000 కోట్లు జమ చేశామని, ఇందులో తాము అధికారంలోకి రాగానే విడుదల చేసిన రూ.7,000 కోట్లు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం కోసం తాము నెలకు రూ.6,000 కోట్లు ఖర్చు చేస్తుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నెలకు రూ.2,000 కోట్లు మాత్రమే వెచ్చించిందని పోల్చి చెప్పారు. రైతు సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై, తమ రెండున్నరేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని ప్రతిపక్షానికి సవాల్ విసిరారు.


కేసీఆర్ హయాంలో మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, రాష్ట్ర అప్పు రూ.8.11 లక్షల కోట్లకు చేరిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్న ఆ పార్టీ నేతల వ్యాఖ్యలను ఆయన ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ ఇచ్చిన



హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రైలు విస్తరణ పనులను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రాముడి గుడిలోనే దొంగతనమా?

### : మోదీ, అమిత్ షాలపై జగ్గారెడ్డి ఆగ్రహం



అయోధ్య శ్రీరామ మందిరంలో భక్తులు సమర్పించిన హుండీ డబ్బుల చోరీ ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీలోనూ, కేంద్రంలోనూ బీజేపీ ప్రభుత్వమే ఉన్నా, రామాలయ ట్రస్ట్ వారి పరిధిలోనే నడుస్తున్నా... ఈ దొంగతనం జరిగిందని ఆయన అన్నారు. ఈ చోరీపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇన్నేళ్లుగా రాముడి పేరును కేవలం రాజకీయాల కోసం, ఓటు బ్యాంక్ కోసమే బీజేపీ వాడుకుందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై విచారణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీల బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అన్ని మతాలను గౌరవిస్తుందని, ఈ వైఫల్యానికి గాను ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై జగ్గారెడ్డి స్పందిస్తూ... కేటీఆర్ ప్రస్తుతం ఖాళీగా ఉండి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేస్తూ పాలనలో బిజీగా ఉన్నారని చెప్పారు. కేటీఆర్ ఎన్ని విమర్శలు చేసినా రేవంత్ రెడ్డే సీఎంగా కొనసాగుతారని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## రైతు ఆశీర్వాద సభ కాదు.. శాపనార్థాల సభ

### : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి (Vemula Prashanth Reddy ) అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్దిదారులకు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## టీఎంసీ మహిళా ఎంపీపై కోడిగుడ్లతో దాడి



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత... ఆ రాష్ట్రంలో రాజకీయ హింస తీవ్రరూపం దాల్చింది. ప్రతిపక్ష టీఎంసీ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా టీఎంసీ మహిళా ఎంపీ మహువా మొయిత్రాపై దాడి జరిగింది. పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్న సమయంలో ఓ దుకాణం వద్ద ఆమెపై కొందరు కోడిగుడ్లు విసిరారు. ఈ ఘటనను మహువా స్వయంగా ధృవీకరించారు.బీజేపీ కార్యకర్తలు ఈ దాడికి పాల్పడినట్లు మహువా ఆరోపించారు. రాష్ట్ర పోలీసుల వైఫల్యమే ఇలాంటి ఘటనలకు కారణమని ఆమె విమర్శించారు. ఇప్పటికే టీఎంసీ ముఖ్య నాయకుడు అభిషేక్ బెనర్జీ, మాజీ మంత్రులపై కూడా దాడులు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బీజేపీ ఇంకా స్పందించలేదు. బెంగాల్‌లో ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న దాడుల కారణంగా అక్కడి రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారుతోంది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
02 గురువారం జూలై 2026.

# పదవి విరమణ పొందిన ప్రసాద రావును ఘనంగా సత్కరించిన





బుచ్చియ్య పేట మండలం తురకలపూడి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ధూళి రామ్ ప్రసాదరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం తుర్కలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు, మండల విద్యాశాఖ అధికారి బి కె ఎస్ విశ్వేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు రాజు, ఓపెన్ స్కూల్ జిల్లా ఇన్చార్జి తుంపాల వెంకటరమణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెనుమత్స కృష్ణంరాజు, గంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రసాదరావు సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులను విద్య బుద్ధులను నేర్పించి వారికి ఉన్నంత శిఖరాలను తీర్చి దిద్దెరని ప్రసాదరావు కొనియాడారు. ఆయన పదవి విరమణ చేసిన విద్యార్థులతో మమేకమై ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు విలువైనదే = ఓటు హక్కును కాపాడుకోవాలి సిహెచ్ యాదయ్య

## మహేశ్వరం మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 01:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ ఆదాయం మాట్లాడుతూ..తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) కార్యక్రమం

మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు మహేశ్వరం మండలం లోని ఆకన్ పల్లి గట్టుపల్లి పోరండ్ల కోళ్ల పడకల్ గ్రామంలో బూత్ లెవెల్ ఏజెంట్ల ( బి ఎల్ ఎ ) విధివిధానాలు, ఓటర్ల జాబితా సవరణపై మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

ఈ సందర్భంగా సిహెచ్ యాదయ్యలి మాట్లాడుతూ..

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బూత్ లెవెల్ ఏజెంట్లు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ మరియు



విధివిధానాలపై ఏజెంట్లకు ఆయన దిశానిర్దేశం చేశారు.

ప్రతి బూత్ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య కోరారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి సమతా ప్రకాష్

## మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమతా ప్రకాష్

( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 01:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సర్దార్ నగర్ గ్రామంలో.. సమత ప్రకాష్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ సార్ కార్యక్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు ఈ సందర్భంగా సమత ప్రకాష్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒకరికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన అక్కు అని అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు వ్యవహరించాలని రాజకీయ పక్షపాతం లేకుండా సవరణ ప్రక్రియను నిర్వహించాలని కోరారు ప్రతి గ్రామంలో వార్డు బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి అర్హుడి ఓటు కీలకమని



అందరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు

# 36 మంది వివోఏలకు యూనిఫామ్‌లు

## సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ చొరవ..
## పంపిణీ చేసిన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి

గీసుగొండ, జులై 1 హైదరాబాద్ ఎస్టేట్:
గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గీసుగొండ మండల సమాఖ్య పరిధిలోని 36 మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వివోఏలు)కు యూనిఫామ్‌లను ఘనంగా పంపిణీ చేశారు. గీసుగొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజిక సేవకురాలు, ప్రజా నాయకురాలు అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యూనిఫామ్‌లను అందజేశారు. మండల సమాఖ్యలో విధులు నిర్వహిస్తున్న 27 మంది మహిళా వివోఏలకు అధికారిక యూనిఫామ్‌కు అనుగుణంగా ప్రత్యేక చీరలను, 9 మంది పురుష వివోఏలకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్వయం సహాయక మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణాభివృద్ధిలో వివోఏల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం గ్రామీణాభివృద్ధికి మరింత దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన యూనిఫామ్‌లను సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ చొరవతో సమకూర్చి మహిళా వివోఏలకు అధికారిక యూనిఫామ్‌కు అనుగుణంగా ప్రత్యేక చీరలను, పురుష వివోఏలకు యూనిఫామ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం ముక్కెర



ఈశ్వరయ్య, ప్రగతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గట్టు రాధిక, కార్యదర్శి శారద, కోశాధికారి శిల్ప, సీసీలు సురేష్, నర్సయ్య, శ్రీలత, వివోఏలు, గీసుగొండ ఉపసర్పంచ్ కోట ప్రమోద్, గీసుగొండ సహకార సంఘం డైరెక్టర్ దౌడు సునీల్, కందికొండ రాజ్‌కుమార్, మాజీ వార్డు సభ్యుడు దౌడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వహించిన నోముల శ్రీనివాస్

హైదరాబాద్, జూలై 01:
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో గ్రేడ్ 2 ఈఓగా బాధ్యతలు నిర్వహించిన నోముల శ్రీనివాస్ కాచిగూడ లోని పూనంచంద్ గాంధి ధర్మశాల ఈఓగా పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బుధవారం పూనంచంద్ గాంధీ ధర్మశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ ను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కె.భాస్కర్, ఈఓ గ్రేడ్ 1 గుండా సురేందర్, ఈఓలు సుబ్రమణ్య శాస్త్రీ, బాను ప్రసాద్, బాలకృష్ణ, జితేందర్ రెడ్డి తదితరులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నోముల శ్రీనివాస్ అంకిత భావంతో విధులను నిర్వర్తించి ఆ పదవులకే వన్నె తెచ్చి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు.



## ఆల్మపూరి శ్రీ శృంగేరి శంకర మఠం 19వ వార్షికోత్సవంలో పాల్గొన్న దేప సురేఖ భాస్కర్ రెడ్డి – దంపతులు



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 01:)
రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ ఆల్కపూరి కాలనీలోని శ్రీ శృంగేరి శంకర మఠంలో జరుగుతున్న ఏకోనవింశతి (19వ) వార్షికోత్సవ మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అల్కాపురి శ్రీ శృంగేరి శంకర భగవంతుని వేడుకున్నట్టుగా తెలియజేస్తూ.. రాబోయే ఎన్నికలలో మహేశ్వరం గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మాధిపతి కె.వి శ్రీనివాస్ శర్మ, సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# అపరిచిత వ్యక్తుల నుండి జాగ్రత్త గా వుండండి

## రామకృష్ణపూర్ ఎస్ఐ శ్రీధర్



హైదరాబాద్ ఎస్టేట్ జులై 01
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు



సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఆధార్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని తెలిపారు. అలాగే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని, ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే సమయంలో అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబరక్రైమ్ .జిఓవి.ఐన్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే నష్టపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కాలనీ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 1:-
ఇబ్రహీంపట్నం: సీతారాంపేట్ జర్నలిస్టు కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కాలనీకి చెందిన జర్నలిస్టులు బుధవారం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, ఇతర ప్రాథమిక సౌకర్యాల కల్పన వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చాలాకాలంగా ఈ సమస్యల కారణంగా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ కమిషనర్, చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ కాలనీలోని పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చెరుకూరి మల్లేష్, హనుమంతు సుదర్శన్, చెనమోని గోపాల్, మహేష్ చారి తదితరులు పాల్గొని కాలనీ అభివృద్ధికి సంబంధించి అధికారులతో చర్చించారు.

## గ్రామాభివృద్ధి ధ్యేయంగా మురికి నీటి కాలువలకు శాశ్వత పరిష్కారం సర్పంచ్ తిరగమల్ల సుమలత కృష్ణ




హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 1

రాచులూరు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో అండర్ డ్రైనేజ్ వర్క్ చేపట్టడం వల్ల గ్రామంలో మురుగునీటి సమస్య శాశ్వత పరిష్కారంగా దిశగా అడుగులు పడుతున్నాయి ఈ పనులు గ్రామంలోని ప్రధాన వీధులు మరియు నీరు నిలిచే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని నిర్వర్తిస్తున్నారు గ్రామ సర్పంచ్ తీర్గమళ్ళ సుమలత కృష్ణ ఆధ్వర్యంలో ఈ పనులు వేగంగా కొనసాగుతున్నాయి ఈ యొక్క పనులు గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నుండి 5 లక్షల రూపాయలు పనులు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిక్కల కృష్ణ కొత్త శేఖర్ భవాని స్వరూప దాంతోజీ రాజ్యలక్ష్మి గానుగుపేట రాజు గ్రామ పెద్దలు తిక్కల కృష్ణ తిరగమల్ల నరసింహ కటికల హరికృష్ణ మరాటి కుమార్ భవాని అరవింద్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఫ్యూచర్ సిటీ భూసేకరణపై ఉద్రిక్తత..

### రైతులుఅధికారుల మధ్య వాగ్వాదం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 1:– రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని కుర్మిద్ది, మేడిపల్లి గ్రామాల్లో ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. సాగు కోసం భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంటలు వేశామని చెబుతున్న రైతులు, అధికారులు జేసీబీ యంత్రాలతో పంటలను తొలగించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ సందర్భంగా రైతులు చర్యలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది, అధికారులతో వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అప్రమత్తమై శాంతిభద్రతలను కాపాడే చర్యలు చేపట్టారు. తమ భూముల విషయంలో కోర్టు నుంచి స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా అధికారులు బలవంతంగా భూముల్లోకి ప్రవేశించి పనులు చేపడుతున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నాశనమవడంతో తమకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని, సంబంధిత అధికారులు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మరోవైపు, ఈ భూసేకరణ తీరుపై అధికార పార్టీకి చెందిన కొందరు స్థానిక కార్యకర్తలు కూడా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. రైతుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, చట్టపరమైన అంశాలను గౌరవిస్తూ తగిన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారగా, భూసేకరణ ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






# రాష్ట్ర నాయకత్వానికి కుడా రెండేళ్ల ప్రగతి నివేదిక

### వరంగల్ అభివృద్ధి కార్యాచరణ, భవిష్యత్ ప్రణాళికలపై ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సమగ్ర వివరణ





హైదరాబాద్, జూలై 1 హైదరాబాద్ ఎస్టేట్:
వరంగల్ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రూపొందించిన 'రెండేళ్ల ప్రగతిపరిపాలనా నివేదిక' ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జానారెడ్డికి బుధవారం హైదరాబాద్‌లో సమర్పించారు. నివేదికలో కుడా రెండేళ్ల పనితీరు, వరంగల్ మహానగర అభివృద్ధి దిశగా చేపట్టిన కార్యక్రమాలు, రానున్న కార్యాచరణను రాష్ట్ర నాయకత్వానికి వివరించారు. మౌలిక వసతుల విస్తరణ, మాస్టర్ ప్లాన్ అమలు, ల్యాండ్ పూలింగ్‌లో నమోదైన పురోగతి, కాళోజీ కళాక్షేత్రం వంటి కీలక ప్రాజెక్టుల పూర్తి, పట్టణ విస్తరణకు రూపొందించిన ప్రణాళికలు, వరంగల్‌ను ఐటీ, పర్యాటక రంగాల్లో అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యాలను నివేదికలో పొందుపరిచారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్దేశించిన అభివృద్ధి దిశగా కుడాను ఆర్థిక స్వావలంబన వైపు బలోపేతం చేస్తూనే, పారదర్శక పరిపాలన, ప్రణాళికాబద్ధ పట్టణాభివృద్ధి, నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కుడా రెండేళ్ల పనితీరును రాష్ట్ర నాయకత్వం అభినందించింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని అభినందించారు.

# ట్రేడ్ లైసెన్స్ లేకుంటే షాపులు సీజ్

### నూతన పంచాయతీ రాజ్ చట్టం అమలులో రాజీ లేదు..

### పారిశుధ్య నిర్లక్ష్యంపై కార్యదర్శులకూ కఠిన చర్యలు : డీపీఓ కల్పన




గీసుకొండ, జులై 1 హైదరాబాద్ ఎస్టేట్:
ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి కె. కల్పన హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తే షాపులను సీజ్ చేయడంతో పాటు పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతితో కలిసి గీసుకొండ మండలంలోని కొనాయమాకుల, విశ్వనాథపురం, కొమ్మాల గ్రామ పంచాయతీల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి గ్రామాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతానికి ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, కమర్షియల్ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు సహా అన్ని వాణిజ్య సంస్థలకు నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పన్నుల అంచనాలను త్వరగా పూర్తి చేసి, నిబంధనల మేరకు వసూలు చేయాలని సూచించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ గ్రామాల పరిశుభ్రతకు కీలకమని పేర్కొన్న డీపీఓ, తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు, ఈ–వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే నాలుగు రకాల చెత్త బుట్టల వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇల్లు, ప్రతి వ్యాపార సంస్థ నుంచి చెత్తను విడివిడిగా సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. మురుగు కాల్వల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి నివారణ చర్యలను నిరంతరం చేపట్టాలని ఆదేశిస్తూ, విధుల్లో నిర్లక్ష్యం లేదా పారిశుధ్య నిర్వహణలో లోపాలు తలెత్తితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో గీసుకొండ ఇంచార్జి ఎంపీఓ టి. శేషాంజన్ స్వామి, సర్పంచులు వజ్ర రాజు, కన్నెబోయిన యమున ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు రామారావు, పి. శ్రీధర్, మురళీకృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఐసీ జాతీయాకరణ ఉద్యమానికి కీలక శక్తి..

### 76 ఏళ్ల అఖిల భారత భీమా ఉద్యోగుల సంఘం పోరాట ప్రస్థానం

### నర్సంపేట ఎల్ఐసీ బ్రాంచ్‌లో అఖిల భారత భీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఈఎ) ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా





నర్సంపేట, జులై 1 హైదరాబాద్ ఎస్టేట్:
భారత జీవిత భీమా రంగంలో ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, పాలసీదారుల ప్రయోజనాల సంరక్షణ, ప్రభుత్వ రంగ భీమా వ్యవస్థ బలోపేతానికి ఏడు దశాబ్దాలకు పైగా నిరంతర పోరాటం సాగిస్తున్న అఖిల భారత భీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఈఎ) 76వ ఆవిర్భావ దినోత్సవం (ప్లాటినం జూబ్లీ) వేడుకలను నర్సంపేట ఎల్ఐసీ బ్రాంచ్‌లో ఘనంగా నిర్వహించారు. 1951 జూలై 1న ఆవిర్భవించిన ఈ సంఘం, 1956లో ఎల్ఐసీ జాతీయాకరణకు దారితీసిన ఉద్యోగుల ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిందని నాయకులు పేర్కొన్నారు.

76 ఏళ్లుగా ఉద్యోగులు, పాలసీదారులు, భీమా ఏజెంట్ల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం సాధనలో సంఘం విశిష్ట సేవలు అందిస్తోందని కొనియాడారు. కార్యక్రమానికి నర్సంపేట బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ బెజ్జంకి బిక్షపతి ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ, 1951 జూలై 1 భారత జీవిత భీమా రంగ కార్మిక ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయమైన, స్ఫూర్తిదాయకమైన రోజని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత, మెరుగైన సేవా నిబంధనలు, కార్మిక హక్కుల సాధన, అసంఘటిత రంగంలోని ఉద్యోగులకు సంఘటిత శక్తిని అందించడం వంటి అనేక చారిత్రక విజయాలను సంఘం సాధించిందన్నారు. విలువలు, సిద్ధాంతాలు, సేవా దృక్పథంతో 76 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ప్లాటినం జూబ్లీని జరుపుకోవడం ప్రతి ఉద్యోగి గర్వించదగ్గ ఘట్టమని అన్నారు.

సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ జె. రత్నప్రణయ్ పతాకావిష్కరణ నిర్వహించి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ భీమా వ్యవస్థను బలోపేతం చేయడం, ఉద్యోగులు, పాలసీదారులు, ఏజెంట్ల ప్రయోజనాలను పరిరక్షించడం అత్యంత కీలక బాధ్యతగా మారిందన్నారు.

భీమా రంగాన్ని బలహీనపరిచే పరిణామాల పట్ల ఉద్యోగులంతా అప్రమత్తంగా ఉండి సంఘటిత శక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఆర్. రమేష్ చేసిన ఉద్యమ నినాదాలు కార్యక్రమానికి ప్రత్యేక ఉత్సాహాన్ని నింపాయి. నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ ఎన్.వి. గోపీకిషోర్ మాట్లాడుతూ, యాజమాన్యంఉద్యోగుల సంఘం పరస్పర సహకారంతో పనిచేయడం సంస్థ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని, ఉద్యోగుల సంక్షేమం, సంస్థ ప్రగతికి ఎల్లప్పుడూ కలిసి పనిచేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా జీవిత భీమా ఏజెంట్ మోహన్‌రెడ్డి, సీనియర్ ఉద్యోగులు, మాజీ కార్యదర్శులు శ్యామ్‌సింగ్, రాములు, నిక్సన్ సంఘం సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో కామ్రేడ్లు సత్యనారాయణ, రవీందర్, మల్లేశం, మధు, వెంకన్న, చక్రి, శ్రీరామ్, కౌసల్యతో పాటు ఉద్యోగుల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్లాటినం జూబ్లీ వేడుకలు ఉద్యోగుల ఐక్యతకు, సంఘం 76 ఏళ్ల విశిష్ట పోరాట ప్రస్థానానికి ప్రతీకగా నిలిచాయి.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# కృత్రిమ మేధతో వైద్య రంగంలో సరికొత్త విప్లవం

## మందమర్రి జీఎం ఎన్.రాధాకృష్ణ

హైదరాబాద్ ఎస్టేట్ జూలై 01
వైద్య శాస్త్రానికి కృత్రిమ మేధ (AI) తోడవడంతో మానవ ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఎన్ .రాధాకృష్ణ అన్నారు. బుధవారం 'డాక్టర్స్ డే' పురస్కరించుకుని స్థానిక కేకే-1 డిస్పెన్సరీలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం వైద్య శాస్త్రం శాఖోపశాఖలుగా విస్తరిస్తోందని, గతంలో నయం కాని రోగాలు సైతం ఇప్పుడు ఆధునిక సాంకేతికతతో లొంగివస్తున్నాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధ (AI) ఎంతగా విశ్లేషించినప్పటికీ, చివరికి డాక్టర్‌ను సంప్రదించమని మాత్రమే సూచిస్తుందని, సమాజంలో వైద్యుడికి ఉన్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సింగరేణి సంస్థ కార్మికుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్తూ. విధులకు గైర్హాజరయ్యే (అబ్సెంటిజం) కార్మికులకు వైద్యులు కౌన్సిలింగ్ ఇచ్చి, వారు క్రమబద్ధంగా విధులకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని కోరారు.

రోగుల పట్ల ఓపిక అవసరం:
డీజీఎం (ఐఈడీ) కె .కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఆసుపత్రి సిబ్బంది కార్మికులకు ఓపికతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. సమాజంలో డాక్టర్ల సేవలు మరువలేనివని, అందుకే 'వైద్యుడో నారాయణో' అనే నానుడి వచ్చిందని గుర్తింపు కార్మిక సంఘం కార్యదర్శి సలంద్ర సత్యనారాయణ కొనియాడారు.
ఈ వేడుకల్లో భాగంగా సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ జారీ చేసిన ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని డాక్టర్ పాక శ్రీజకు జీఎం రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. అలాగే కేకే డిస్పెన్సరీలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా ఉద్యోగం సాధించిన నక్క సుష్మను జీఎంతో పాటు అతిథులు, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వర్ రావు, మెడికల్ అధికారి డాక్టర్ హుస్సేన్ ఖాన్ అర్ఫాత్ మరియు డిస్పెన్సరీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.





# డా. మనోజ్ రెడ్డి కి ఘన సత్కారం



హైదరాబాద్, జూలై 01:
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజారోగ్య సేవలలో విశిష్ట సేవలు అందించినందుకు డా. మనోజ్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందించారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్ గారు మరియు కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డా. శ్రీధర్ కస్తూరి గారు ఈ సత్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు డా. మనోజ్ రెడ్డి గారి నిబద్ధత, నిజాయితీ, ప్రజారోగ్య సేవల పట్ల అంకితభావాన్ని ప్రశంసిస్తూ, సమాజ సేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన... చెవిటి వెంకన్న యాదవ్



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి ) మండలంలోని గోరెంట్ల గ్రామంలో జటంగి మల్లమ్మ మల్లయ్య యాదవ్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సూర్యాపేట జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు , రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యెలిమినేటి అజయ్ కుమార్ఈ సందర్భంగా చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు గురైయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డితుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ నాయకత్వంలో తుంగతుర్తినియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించి సొంతింటి కల సహకారం చేస్తున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మందికి ఆశ్రయం కల్పిస్తోందని తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోరెంట్ల గ్రామ సర్పంచ్ అంగిరేకుల రామ్మూర్తి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొడి కుమార్ యాదవ్ , సంగాని సాగర్ తాళ్లపల్లి లింగయ్య బత్తుల అశోక్ దామెర్ల సోమయ్య మైసయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# గోల్డ్ అండ్ డైమండ్ ఆభరణాల తయారీ, జీఎస్టీపై 51 శాతం తగ్గింపు

### రాబోయే పదేళ్లలో 100 షోరూమ్ లు తెరవడమే తమ లక్ష్యం

### వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ రాజు మడిపడిగె

### జూలై 9న తన 51వ పుట్టినరోజు సందర్భంగా జూలై 1వ తేదీ నుండి జూలై 7వ తేదీ వరకు ఈ ప్రత్యేక బర్త్ డే ఆఫర్లు

### విబిజి (వీబీజీ) ఫౌండేషన్ ద్వారా పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, అన్నదానాలు, రక్తదాన శిబిరాలు







హైదరాబాద్, జూలై 01: ప్రముఖ ఆభరణాల సంస్థ వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ రాజు మడిపడిగె తన 51వ జన్మదినాన్ని పురస్కరించుకుని వినియోగదారుల కోసం భారీ ఆఫర్లను ప్రకటించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ సంస్థ అనతికాలంలోనే ఇంతటి విజయం సాధించడానికి కారణమైన కస్టమర్లు, వెండర్లు, డైరెక్టర్లు అలాగే మీడియా మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జూలై 9న తన 51వ పుట్టినరోజు సందర్భంగా.. జూలై 1వ తేదీ నుండి జూలై 7వ తేదీ వరకు ఈ ప్రత్యేక బర్త్ డే ఆఫర్లు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ ఆఫర్లలో భాగంగా ఆభరణాల మేకింగ్ ఛార్జీలు, తరుగు, స్టోన్ ఛార్జీలతో పాటు జీఎస్టీపై కూడా వినియోగదారులకు ఫ్లాట్ 51% డిస్కౌంట్ అందిస్తున్నట్లు ప్రకటించారు. వినియోగదారులు చెల్లించాల్సిన 51% జీఎస్టీని సంస్థే స్వయంగా ప్రభుత్వానికి చెల్లిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వీటితో పాటు, రూ. 7,20,000 ఆ పైన విలువైన గోల్డ్, డైమండ్ లేదా సిల్వర్ ఆభరణాలు కొనుగోలు చేసిన వారికి సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటీని ఎటువంటి లక్కీ డ్రా లేకుండా నేరుగా ఉచిత బహుమతిగా అందిస్తామని ప్రకటించారు. అయితే ఈ ఉచిత స్కూటర్ ఆఫర్ కేవలం మొదట కొనుగోలు చేసిన 51 మంది వినియోగదారులకు మాత్రమే పరిమితం అని, ఈ ఎలక్ట్రిక్ వెహికల్ ఒకసారి ఛార్జింగ్ చేస్తే 60 నుంచి 70 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని ఆయన వివరించారు. శంషాబాద్ నుండి సోమాజిగూడ వరకు భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తే సంవత్సరానికి దాదాపు రూ. 4 కోట్లు ఖర్చవుతుందని, అంత భారీ మొత్తాన్ని ప్రచారాల కోసం వృథా చేయకుండా లాభాన్ని డిస్కౌంట్ల రూపంలో తమ కస్టమర్లకే అందించాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజు మడిపడిగె తెలిపారు. వ్యాపారం ప్రారంభించిన 8 నెలల్లోనే హైదరాబాద్ లో మూడు, వైజాగ్ లో ఒకటి చొప్పున మొత్తం 4 బ్రాంచ్ లను ఏర్పాటు చేశామని, త్వరలోనే రాజమండ్రి, విజయవాడ, గచ్చిబౌలి, సుచిత్ర, కూకట్ పల్లి ప్రాంతాల్లో కొత్త షోరూమ్ లు ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది 10 నుంచి 12 షోరూమ్ లు, రాబోయే పదేళ్లలో 100 షోరూమ్ లు తెరవడమే తమ లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే, వ్యాపారంతో పాటు సామాజిక సేవలో కూడా ముందున్నామని, ప్రతి ఏటా తన పుట్టిన రోజున విబిజి (వీబీజీ) ఫౌండేషన్ ద్వారా పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, అన్నదానాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు అందజేస్తున్నామని ఆయన వెల్లడించారు. మణికొండ, జూబ్లీహిల్స్, వనస్థలిపురం, విశాఖపట్నం నగరాల్లో తమ సంస్థ బ్రాంచీలు ఉన్నాయని అయన తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్స్ : 9581026453, 8639250791, 9182330362 లో సంప్రదించాలని ఆయన సూచించారు.

# 55 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

### - అధ్యక్షులు కలింగం



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )
మండల కేంద్రంలో ఐఫ్ టు యు సభ్యులు సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా అధ్యక్షులు కలింగం పాల్గొని మాట్లాడుతూ ఎన్నో కార్మిక పోరాటాలు, త్యాగాలు చేసి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును సాధించుకుంటే దానిలోని డబ్బులను ఇష్టనుసారంగా ఖర్చు పెడుతూ కార్మిక వర్గ ప్రయోజనాలను ప్రైవేట్, కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనదని అన్నారు. రక్త పరీక్షల పేరుతో ప్రతి కార్మికుడి పై మూడు వేల రూపాయలపైగా సి ఎస్ సి హెల్త్ గ్రూప్ వారికి అప్పజెప్తూ సంక్షేమ బోర్డులోని డబ్బులను వృధా చేస్తున్నారని, దీనివలన కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ దానిని తక్షణమే రద్దు చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లాలో లేబర్ అధికారుల పనితీరు నత్త నడకన కొనసాగుతున్నదని దీనితో అనేక క్లైములు పెండింగ్ లో ఉన్నాయని సత్వరమే పరిష్కారం చేసి కార్మిక వర్గానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలకు ఉన్నత చదువుల కోసం స్కాలర్షిప్లు, కార్మిక వర్గానికి పనిముట్లు రూపంలో సహాయ సహకారాలు బోర్డు నుండి అందించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ( ఐఎఫ్టియు) జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి రాంనర్సయ్య, మండల కమిటీ సభ్యులు పరమేష్,జిల్లా నాయకులు బుచ్చయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ప్రచారం కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిపైకఠిన చర్యలు తీసుకోవాలి

### – విమర్శ సద్విమర్శగా ఉండాలి – డా. పిట్టా వరప్రసాద్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి విజయవాడ, జూలై 1:
సోషల్ మీడియాలో జనం చప్పట్లు కొట్టడం, తాము హైలైట్ కావడం, వ్యక్తిగత ప్రచారం పొందడం కోసం కొందరు వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి, సామాజిక సామరస్యానికి, రాజ్యాంగ విలువలకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి డా. పిట్టా వరప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు.భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయినప్పటికీ, ఆ హక్కును సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవాన్ని కాపాడే విధంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. విమర్శలు ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమని, అయితే అవి వాస్తవాల ఆధారంగా నిర్మాణాత్మకంగా ఉండాలే గానీ వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారం, కుల, మత, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పరిస్థితులు సృష్టించడం, సమాజంలో అశాంతికి కారణమయ్యే వ్యాఖ్యలు చేయడం తీవ్రమైన బాధ్యతారాహిత్యమని ఆయన పేర్కొన్నారు. అలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవని, సామాజిక విభేదాలను మరింత పెంచుతాయని హెచ్చరించారు.చట్టాలను ఉల్లంఘిస్తూ విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారం చేసే వారిపై ప్రభుత్వం, పోలీసు శాఖ, సంబంధిత దర్యాప్తు సంస్థలు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డా. వరప్రసాద్ డిమాండ్ చేశారు. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలను వినియోగించే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, నిర్ధారణ లేని సమాచారాన్ని వ్యాప్తి చేయకుండా సామాజిక బాధ్యతను గుర్తించాలని కోరారు. "ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉంది. కానీ విద్వేషానికి, అవమానానికి, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు స్థానం లేదు. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను సమాజ నిర్మాణానికి వినియోగించాలి; సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి కాదు. శాంతి, సమానత్వం, సోదరభావం, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత" అని డా. పిట్టా వరప్రసాద్ పేర్కొన్నారు.

# నూతన రేషన్ షాపును ప్రారంభించిన... వెంకన్న



హైదరాబాద్ ఎ స్టేట్ మద్ధిరాల( ప్రతినిధి) మండల కేంద్రంలోని చిన్ననేమీల గ్రామంలోని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పచ్చిపాల వెంకన్న నూతన రేషన్ షాపు ను ఓపెన్ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననేమిల గ్రామం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని డీలర్ కడెం సుమతి చెప్పడంజరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుత్బుద్దిన్ మండల సేవాదళ్ అధ్యక్షులు రమేష్ యాదవ్ మార్కెట్ కమిటీ మెంబర్ నజీర్ ఖాన్ గ్రామ సర్పంచ్ మక్కా వీరన్న ఉపసర్పంచ్ సుంచు మహేష్ వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
02 గురువారం జూలై 2026.

# గ్రామ యువత సేవా స్ఫూర్తి

### కత్తి బిక్షపతి 11వ రోజు స్మరణలో రూ.21,000 ఆర్థిక సహాయం

### గీసుకొండలో భావోద్వేగ నివాళులు

### ఐక్యతకు ప్రతీకగా నిలిచిన స్మరణ సభ



గీసుగొండ, జులై 1 హైదరాబాద్ ఎస్టేట్:
గీసుకొండ గ్రామంలో అకాల మరణం చెందిన కత్తి బిక్షపతి 11వ రోజు స్మరణ కార్యక్రమం తీవ్ర భావోద్వేగాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై దివంగతునికి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు సేవా భావాన్ని చాటుతూ మొత్తం రూ.21,000 ఆర్థిక సహకారాన్ని అందజేశారు. దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో యువత ముందుకు రావడం గ్రామంలో విశేషంగా ప్రశంసలు పొందింది. స్మరణ సభలో పాల్గొన్న గ్రామస్థులు కత్తి బిక్షపతి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమం గ్రామ ఐక్యత, సేవాభావం, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచింది.

# తారు లేచి...కంకర తేలి

హైదరాబాద్ ఎ స్టేట్ మద్దిరాల (ప్రతినిధి )
మండల కేంద్రం నుండి ముకుందాపురం వెళ్లే ప్రధాన రహదారి గుంతల మాయమైంది.ముకుందాపురం, జి.కొత్తపెల్లి, మామిళ్ల మడవ, సుమారు పది కిలోమీటర్ల తారు లేచి రోడ్డు గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే ఒళ్ళు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు ఐదేళ్ల కిందట గత ప్రభుత్వం రోడ్డు ఆధునికరిస్తానని 2.8 కోట్లు మంజూరు చేసిందని గుత్తేదారులు పనిచేయమని వెళ్లిపోయారు. ప్రభుత్వం పాలకులు మారారు వర్షాలు పడితే కష్టమని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



మండల కేంద్రం నుండి ముకుందాపురం వెళ్లే రహదారి

## ప్రజా సమస్యల వెనుతులను స్వీకరిస్తున్న.... సుందరపు





ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించి, వారి సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నాలుగేళ్లుగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు 'గబ్బర్ సింగ్' అరెస్ట్



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కఠిన ఆదేశాల మేరకు, కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు పర్యవేక్షణలో, రోలుగుంట సబ్ ఇన్‌స్పెక్టర్ పి.రామకృష్ణారావు మరియు వారి సిబ్బంది కలిసి మంగళవారం ఒక కీలకమైన విజయాన్ని సాధించారు. గత నాలుగేళ్లుగా పోలీసుల కళ్లు గప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ గంజాయి అక్రమ రవాణాదారుడిని (ఏ4) రోలుగుంట పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు.
నిందితుడి కొర్రా ప్రసాద్ అలియాస్ గబ్బర్ సింగ్ 2022 సంవత్సరంలో రోలుగుంట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇతను నాలుగో నిందితుడిగా (ఏ4) ఉన్నాడు. ఈ కేసు నమోదైనప్పటి నుండి గత నాలుగేళ్లుగా ఇతను పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్నాడు.
నమ్మదగిన సమాచారం మేరకు రోలుగుంట పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి, పరారీలో ఉన్న ఈ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి న్యాయపరమైన చర్యల నిమిత్తం నిందితుడిని కోర్టుకు తరలిస్తున్నారు.జిల్లాలో గంజాయి సాగు, రవాణా, మరియు విక్రయాలకు పాల్పడే వారిపై ఎంతటి వారైనా సరే కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని, పరారీలో ఉన్న మిగిలిన నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# కొమ్మాల క్షేత్రంలో 42 అడుగుల ధ్వజస్తంభ ప్రతిష్ఠకు సర్వం సిద్ధం

### – రూ.14 లక్షల వ్యయంతో 60 ఏళ్ల నారయాప చెట్టుతో శాస్త్రోక్త నిర్మాణం

### – జూలై 2 నుంచి 5 వరకు మహోత్సవాలు

### – జూలై 5న జీయర్ స్వామి అమృతహస్తాలతో యంత్ర ప్రతిష్ఠ





గట్ల శ్రీనివాస్, గీసుకొండ, జూలై 1 హైదరాబాద్ ఎస్టేట్:
వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మరో ఆధ్యాత్మిక మైలురాయికి సిద్ధమైంది. ఆలయ వైభవానికి చిరస్థాయిగా నిలిచే 42 అడుగుల నూతన ధ్వజస్తంభాన్ని రూ.14 లక్షల వ్యయంతో ప్రతిష్ఠించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన 60 సంవత్సరాల నారయాప చెట్టుతో ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాలను జూలై 2 నుంచి 5 వరకు శ్రీ పాంచరాత్ర దివ్యాగమ శాస్త్రోక్త విధానంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు, గ్రామ పెద్దలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మహోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ఠ, ధ్వజస్తంభ స్థాపన కార్యక్రమం జూలై 5న ఉదయం 7.05 గంటలకు శతభిషా నక్షత్రయుక్త కర్కాటక లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి అమృతహస్తాలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మిక ప్రముఖులు హాజరుకానున్నారు. ధ్వజస్తంభానికి శాస్త్రోక్తంగా రాగి తొడుగు అమర్చనుండగా, ప్రతిష్ఠ అనంతరం ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలు, వార్షిక ధార్మిక ఉత్సవాలకు ఇది ఆధ్యాత్మిక కేంద్రబిందువుగా నిలవనుంది. మహోత్సవాలు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో, ఉ.వే.ప్ర. శ్రీమాన్ చక్రవర్తుల వెంకటాచార్యుల మంగళాశాసనాలతో వేదపండితుల ఆధ్వర్యంలో త్రయాహ్నిక దీక్షతో నిర్వహించనున్నారు. నాలుగు రోజుల పాటు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం, అగ్నిప్రతిష్ఠ, సంక్షేప రామాయణ హోమం, సుదర్శన నారసింహ హోమం, జలాధివాసం, క్షీరాధివాసం, ధాన్యాధివాసం, రత్నాధివాసం, ఫలపుష్ప శయ్యాధివాసం తదితర వైదిక క్రతువులు నిర్వహించనున్నారు. జూలై 5న ధ్వజస్తంభ ప్రతిష్ఠ అనంతరం మహాపూర్ణాహుతి, మహాకుంభ ప్రోక్షణ, శాంతి కళ్యాణం, అనుగ్రహభాషణం, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించి, మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు మహా అన్నప్రసాద సంతర్పణ చేపట్టనున్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠను కీ.శే. వేములపల్లి సంపత్‌కుమార్ స్మారకార్థం వారి ధర్మపత్ని వేములపల్లి శోభారాణి, కుమారులు సంతోష్‌కుమార్‌మాధవి, శ్రవణ్‌కుమార్‌శ్వేత, కుమార్తె సరితకిషోర్‌కుమార్ కుటుంబ సభ్యులు దాతలుగా నిర్వహిస్తున్నారు. విలేకరుల సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి. ప్రసాద్, సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్, గ్రామ పెద్దలు వీరాటి లింగారెడ్డి, సాయిలి ప్రభాకర్, అంకాతి నాగేశ్వరరావు, కదారి రాజు, బోనగాని రామ్మూర్తి, సంతోష్ కుమార్, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా సహా పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదం, మహా అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి. ప్రసాద్, ధర్మకర్తలు, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌కుబి ఘన సన్మానం



హైదరాబాద్ స్టేట్ జూలై 1,
తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ నియమితులై యారు. ఈ సందర్భంగా ఆమె నివాసంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పూల బొకేలు అందించి ఈ శుభ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ సహ-సమన్వయకర్త వజీర్, ప్రకాష్ గౌడ్లు మాట్లాడుతూ, ఈశ్వరమ్మ యాదవ్ సేవలను గుర్తించి యాదాద్రి ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్‌గా నిజాయితీతో సేవలందించిన అనుభవంతోనే ఈ బాధ్యత ఆమెకు దక్కిందన్నారు. ప్రజల మధ్య ఉంటూ పేదలకు అండగా నిలిచిన నాయకురాలిలు ఈశ్వరమ్మకు మంచి గుర్తింపు ఉందని తెలియజేశారు.
తెలుగుదేశం పార్టీ ప్రారంభ దశ నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఈశ్వరమ్మ యాదవ్ ప్రజాసేవలో విశేషంగా పనిచేశారని, ప్రస్తుతం యాదాద్రి వంటి ప్రతిష్ఠాత్మక దేవస్థానం ట్రస్ట్ బోర్డులో సభ్యురాలిగా నియామకం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా అవకాశం కల్పించిన
.ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఇంకా బాధ్యతలు కనిపించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కర్మన్‌ఘాట్, మరెన్నో దేవస్థాన కమిటీ చైర్మన్గా చక్కగా పనిచేసినందుకు ఇప్పుడు ఈ దేవస్థానం దేవాలయంలో పనిచేసిన(( యాదాద్రి దేవస్థానం )అభివృద్ధికి కూడా తన వంతు సేవలు అందిస్తానని తెలియజేశారు. తనకు సహకరించిన మధుయాష్కి, మల్‌రెడ్డి రామిరెడ్డి, బీర్ల ఐలయ్య, వేముల నరేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను న్యాయబద్ధంగా, పారదర్శకంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.వనస్థలిపురం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూరెళ్ల వేములయ్య గౌడ్ మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధికి విశేష అనుభవం ఉన్న ఈశ్వరమ్మ యాదవ్‌కు యాదాద్రి ట్రస్ట్ బోర్డు సభ్యురాలి బాధ్యతలు అప్పగించడం సరైన నిర్ణయమన్నారు. కర్మన్‌ఘాట్ దేవాలయ చైర్మన్‌గా, పలు దేవాలయాల బాధ్యతలు నిర్వహించిన అనుభవంతో యాదాద్రి దేవస్థానం అభివృద్ధికి ఆమె విశేషంగా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సహ-సమన్వయకర్త వజీర్ ప్రకాష్ గౌడ్, వనస్థలిపురం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూరెళ్ల వేములయ్య గౌడ్, కాంగ్రెస్ యువ నాయకుడు పోచబోయిన సురేష్ యాదవ్, పార్టీ కార్యకర్తలు, బంధువులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా "స్టార్టప్ లాంచ్‌ప్యాడ్ ఇన్నోవేషన్ కాంటెస్ట్2026"

దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, అనకాపల్లిలోని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ మరియు ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో "స్టార్టప్ లాంచ్‌ప్యాడ్ ఇన్నోవేషన్ కాంటెస్ట్2026" కార్యక్రమం మంగళవారం కళాశాల సెమినార్ హాల్ లో విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా త్రివేణుగోపాల్ కడలి, వ్యవస్థాపకులు,కౌమదాకి నెక్సస్ గ్రిడ్ ప్రైవేట్ లిమిటెడ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంఠరావు, ఆర్ అండ్ డీ కోఆర్డినేటర్ డా. ఎస్. రమణ కుమార్ జోగ, సిఎస్ఈ విభాగాధిపతి డా. కె. సుజాత పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ, నేటి యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో స్టార్టప్‌ల పాత్ర అత్యంత కీలకమని, వినూత్న ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలచుకోవడం ద్వారా యువత ఆత్మనిర్భర్ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలు మరియు పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ముఖ్య అతిథి త్రివేణుగోపాల్ కడలి స్టార్టప్ స్థాపనలో ఎదురయ్యే అవకాశాలు, సవాళ్లు, పరిశ్రమ అవసరాలు మరియు ఆవిష్కరణలను విజయవంతమైన వ్యాపారాలుగా తీర్చిదిద్దే మార్గాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.ఈ ఇన్నోవేషన్ కాంటెస్ట్‌లో మొత్తం 15 స్టార్టప్ బృందాలు పాల్గొనగా, సుమారు 75 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు. వివిధ సాంకేతిక, సామాజిక మరియు పారిశ్రామిక సమస్యలకు పరిష్కారాలను



ప్రతిపాదించిన బృందాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
02 గురువారం జూలై 2026.

## షూటింగ్ చేస్తూ ఎంబీబీఎస్ పరీక్షలు రాశా: శ్రీలీల



నటి శ్రీలీల తన సినీ కెరీర్‌తో పాటు వైద్య విద్యను ఎలా కొనసాగించిందో వెల్లడించింది. 'డాక్టర్స్ డే' సందర్భంగా మాట్లాడుతూ 'వైరల్ వయ్యారి' పాట చిత్రీకరణ జరుగుతున్న సమయంలో కూడా ఎంబీబీఎస్ పరీక్షలకు ప్రాధాన్యం ఇచ్చానని తెలిపింది."డాక్టర్ కావడం నా చిన్ననాటి కల. అదే నా అతిపెద్ద అభిరుచి. 'వైరల్ వయ్యారి' షూటింగ్ జరుగుతున్న సమయంలో కూడా నా ఎంబీబీఎస్ పరీక్షలకే మొదటి ప్రాధాన్యం ఇచ్చాను. షూటింగ్ పూర్తయ్యాక వెంటనే ప్రాక్టికల్స్‌కు వెళ్లేదాన్ని. మధ్యలో విరామం దొరికితే మళ్లీ సెట్స్‌కు వచ్చి షూటింగ్‌లో పాల్గొనేదాన్ని. ఇది అంత సులభం కాదు. కానీ వైద్య విద్య నాకు ఎంతో విలువైనది" అని శ్రీలీల చెప్పింది.

'వైరల్ వయ్యారి' పాట 'జూనియర్' సినిమాలోనిది. ఈ చిత్రంలో కిరీటి రెడ్డి హీరోగా నటించగా, దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సాయి కొర్రపాటి నిర్మించారు. ప్రస్తుతం శ్రీలీల పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్', తమిళ చిత్రం 'పరాశక్తి', అలాగే అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ హిందీ రొమాంటిక్ మ్యూజికల్ చిత్రంలో నటిస్తోంది.

## లైవ్ లో ప్రభాస్ కు ఫోన్ చేసిన కేటీఆర్



రాజకీయ కార్యక్రమాలు, పదునైన విమర్శలతో ఎప్పుడూ బిజీగా ఉండే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా ఎవరూ ఊహించని విధంగా సరికొత్త ఎంటర్‌టైనింగ్ లుక్‌లో మెరిసి అందరినీ ఫిదా చేశారు. 'ది అండర్ 18 వరల్డ్' అనే చిన్నారుల గ్రూప్‌తో ఆయన సరదాగా ముచ్చటించిన ఓ ఇంటర్వ్యూ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా హల్‌చల్ చేస్తోంది. ఈ చిట్‌చాట్‌లో పిల్లలు అడిగిన కొన్ని గూగ్లీ లాంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కేటీఆర్ సరదాగా తల పట్టుకోవడం అందరినీ నవ్విస్తోంది. అయితే, ఈ షోలోనే అసలైన ట్విస్ట్ ఇస్తూ.. టాక్ షో జరుగుతుండగానే టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్‌కు ఆయన లైవ్‌లోనే ఫోన్ కాల్ చేశారు. కేటీఆర్ ప్రభాస్‌తో మాట్లాడటం చూసి అక్కడ ఉన్న పిల్లలతో పాటు ఆడియన్స్ సైతం ఆనందంలో మునిగిపోయారు. మరోవైపు, షోలో పాల్గొన్న ఒక చిన్నారి ఛాలెంజ్ విసరడమే ఆలస్యం.. కేటీఆర్ ఏమాత్రం తగ్గకుండా స్టేజ్ పైనే ఆమెతో పోటీ పడి మరీ పుష్-అప్స్ తీసి తన ఫిట్‌నెస్‌తో ఆశ్చర్యపరిచారు. సరిగ్గా ఇంటర్వ్యూ రసవత్తరంగా సాగుతున్న సమయంలోనే ఆయన భార్య శైలిమ నుంచి ఫోన్ రావడం... కేటీఆర్ ఒక్కసారిగా కంగారు పడుతూ.. 'షోలో ఉన్నాను, తర్వాత చేస్తా' అంటూ స్పీడ్‌గా ఫోన్ కట్ చేయడం ఈ ప్రోమోకే అసలైన హైలైట్‌గా నిలిచింది. ఎంతటి పవర్‌ఫుల్ లీడరైనా భార్య ఫోన్ వస్తే ఆ ఆందోళన కామనే కదా? అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. లీడర్‌లోని సరికొత్త వినోదాత్మక కోణాన్ని చూపించిన ఈ ఫుల్ ఇంటర్వ్యూ వీడియో త్వరలోనే రిలీజ్ కానుండటంతో ఇప్పుడు దీని గురించి ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

## 'హైలెస్సో'లో శివాజీ పాత్ర రివీల్.. విలన్‌గా 'లైలం బాబు' లుక్ విడుదల

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'హైలెస్సో' సినిమా నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. నటుడు శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. సినిమాలో ఆయన పాత్ర పేరును కూడా వెల్లడించింది. ఈ చిత్రంలో శివాజీ 'లైలం బాబు' అనే శక్తిమంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. 'ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో త్వరలో పెద్ద తెరపై కనిపిస్తారు' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ వజ్ర వారాహి సినిమాస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఏ నోబడీ' చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న శివాజీ, ఈ సినిమాలోనూ మరోసారి ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. దర్శకుడు ప్రసన్న కుమార్ కోటకు ఇది తొలి చిత్రం. గతేడాది సెప్టెంబర్‌లో సంప్రదాయ పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది సుడిగాలి సుధీర్‌కు హీరోగా ఐదో సినిమా. ఇప్పటికే హీరోయిన్ నక్షా శరణ్ పోషిస్తున్న 'జెస్సీ' పాత్రను కూడా చిత్రబృందం పరిచయం చేసింది. నటాషా సింగ్, నక్షా శరణ్ కథానాయికలుగా నటిస్తుండగా, కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బేవర దుహిత శరణ్య కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.వ్యవసాయ కుటుంబాల్లో తరచూ వినిపించే స్థానిక పలుకుబడి నుంచే 'హైలెస్సో' అనే టైటిల్‌ను తీసుకున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలు, త్యాగం, సంఘర్షణ వంటి అంశాలను ప్రతిబింబిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్, రచయితగా చింతా శ్రీనివాస్ పని చేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ,



మలయాళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.

## నాన్న నాతో అలా ఎప్పుడూ చెప్పలేదు: ఎస్పీ చరణ్!

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం .. తెలుగు పాటకు తేనె వంటి స్వరంతో అభిషేకం చేసిన గాయకుడు. పొలం గట్లపై కన్నెపిల్లలా తెలుగు పాటను పరిగెత్తించిన మధుర గాయకుడు. అలాంటి గాయకుడి తనయుడైన చరణ్ కూడా, గాయకుడిగా తనదైన ముద్రవేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన పాడిన మెలోడీస్ కొన్ని యూత్ హృదయాలలో మ్రోగుతూనే ఉన్నాయి. అలాంటి చరణ్ తాజాగా 'ప్రేమ ది జర్నలిస్ట్' యూ ట్యూబ్ ఛానల్ కి వచ్చిన ఇంటర్వ్యూలో తన గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు.

" మా చిన్నప్పుడు సింగర్ గా నాన్నగారు చాలా బిజీ. ఉదయం వెళితే ఏ రాత్రికో వచ్చేవారు. ఇండస్ట్రీకి చెందిన ఎంతోమంది గొప్పవాళ్లను ఆయన కలుస్తూ ఉండేవారు. పెద్ద పెద్ద హీరోలతో కలిసి పనిచేస్తూ ఉండేవారు. వాళ్ల ఇళ్లకు మేము వెళుతూ ఉండేవాళ్లం .. వాళ్లు కూడా మా ఇంటికి వస్తుండేవారు. అయితే ఇదంతా మాకు చాలా సహజంగా అనిపించేది. అందువలన నేను గానీ .. మా సిస్టర్ గాని మేము బాలుగారి పిల్లలమని చెప్పుకోవడానికి ఎప్పుడూ ప్రయత్నించలేదు. అదో అద్భుతమని కూడా మాకు తెలియదు" అని అన్నారు.

" నేను సింగర్ గా పాడవలసి వచ్చినప్పుడు చాలా టెన్షన్ పడ్డాను. ఎందుకంటే బాలుగారి అబ్బాయి అంటే అందరికీ అంచనాలు ఉంటాయి. అందువలన చాలా ఒత్తిడికి గురయ్యేవాడిని. 'నువ్వు బాలుగారి అబ్బాయివి .. ఆ స్థాయిలో పాడాలి మరి' అని నాన్న ఎప్పుడూ కంగారు పెట్టేవారు కాదు. కెరియర్ ను సీరియస్ గా తీసుకుంటే మిగతావన్నీ దార్లో పడిపోతాయని కూల్ గా చెప్పేవారు. అప్పటి కంటే ఇప్పుడు కాస్త బెటర్ గా పాడగలుగుతున్నాను. కాకపోతే అచ్చు నాన్నలా పాడుతున్నానని అందరూ



అంటుంటే ఆశ్చర్యంగా అనిపిస్తూ ఉంటుంది" అని చెప్పారు.

## రోజూ వేధించేవారు, చివరకు రాయి విసిరా ..

### స్కూల్ రోజుల్లో ఎదురైన చేదు అనుభవం ఇది!

యువ నటి కయాదు లోహర్ తన స్కూల్ రోజుల్లో ఎదుర్కొన్న వేధింపుల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. పదో తరగతి చదువుతున్న సమయంలో కొందరు యువకుల వేధింపులను ఎదుర్కొన్నానని, ఒక దశలో సహనం కోల్పోయి ఆవేశంతో రాయి విసిరిన సంఘటన ఇప్పటికీ గుర్తుందని ఆమె చెప్పుకొచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కయాదు లోహర్, తాను పదో తరగతి చదువుతున్న రోజుల్లో ఇంటికి సమీపంలో ఉన్న ట్యూషన్‌కు వెళ్లేదాన్నని తెలిపారు. ఆ మార్గంలో ప్రతిరోజూ కొందరు అబ్బాయిలు తనను వేధించేవారని చెప్పారు. మొదటి రోజు వాటిని పట్టించుకోలేదని, రెండో రోజు కూడా మౌనంగానే వెళ్లిపోయానని, కానీ మూడో రోజు మాత్రం పరిస్థితి భరించలేకపోయానని ఆమె గుర్తు చేసుకున్నారు.

ఆ రోజు తీవ్ర కోపంతో రోడ్డుపై ఉన్న రాయిని తీసుకుని వారివైపు విసిరినట్లు కయాదు తెలిపారు. ఆ రాయి ఒక యువకుడి తలకు తగలడంతో అతడికి గాయమై రక్తస్రావం జరిగిందని చెప్పారు. ఆ ఘటన తర్వాత తాను అక్కడి నుంచి వెళ్లిపోయానని, తర్వాత ఏమైందో తనకు తెలియదని పేర్కొన్నారు. ఆ సమయంలో కోపం, భయం, నిస్సహాయత కలిసి తనను అలా స్పందించేలా చేశాయని వివరించారు. ఆ సంఘటనను ఇప్పుడు తిరిగి గుర్తు చేసుకుంటే, ఎవరినైనా గాయపరచడం సరైన పద్ధతి కాదని కయాదు అంగీకరించారు. హింస ఎప్పుడూ పరిష్కారం కాదని చెప్పిన ఆమె, అయితే అప్పటి పరిస్థితుల్లో తనకు ఎదురైన వేధింపులు, మానసిక ఒత్తిడి కారణంగానే అలా ప్రవర్తించాల్సి వచ్చిందని తెలిపారు.సాధారణంగా తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తినని, కానీ ఎవరైనా తప్పు చేస్తే దానిని మౌనంగా భరించడం కూడా సరికాదని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కయాదు లోహర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహిళలు, విద్యార్థినులు విద్యాసంస్థలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎదుర్కొనే వేధింపుల సమస్యపై మరోసారి చర్చ మొదలైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు మరింత బలోపేతం కావాలని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం కయాదు లోహర్ పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆమె నటించిన 'ఇధయమ్ మురళి' జూలై 10న విడుదల కానుండగా, 'ఇమ్మోర్టల్' జూలై 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే 'ఐ యామ్ గేమ్', 'ఖలీఫా', 'ది ప్యారడైజ్' వంటి చిత్రాలతో



పాటు హీరో సూర్య నటిస్తున్న మరో చిత్రంలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. న్నారు.





